నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు | నంద్యాల

శుక్రవారం | 12 ఏప్రిల్ 2024 పేజీలు 16


# అకారణంగా దాడి చేశారు



- 51వ వార్డు వైసీపీ ఇంఛార్జీ క్రిష్ణకాంత్ శర్మ
- బ్రాహ్మణులపై దాడులను ఖండించిన బ్రాహ్మణ సంఘాల నేతలు

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :**
ఎలాంటి కారణం లేకుండా తనపై 51వ వార్డుకు చెందిన వై.ఎస్.ఆర్.సీ.పీ నాయకుడు రాఘవేంద్ర నాయుడు దాడి చేశారని 51వ వార్డు వై.ఎస్.ఆర్.సీ.పీ ఇంచార్జి క్రిష్ణకాంత్ శర్మ చెప్పారు. గురువారం ఆయన తన ఇంట్లో బ్రాహ్మణ సంఘం నేతల సమక్షంలో విలేఖరులతో మాట్లాడారు. బుధవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ ప్రచారం షరాఫ్ బజార్‌లో జరుగుతుండగా అందుల్లో పాల్గొన్న తనపై అక్కడే ఉన్న రాఘవేంద్ర నాయుడు చేయి చేసుకున్నారని క్రిష్ణకాంత్ శర్మ తెలిపారు. ఎందుకు కొడుతున్నారని అడిగినా వినిపించుకోకుండా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను ఏం చేసినా బ్రాహ్మణులు ఎవ్వరూ ముందుకువచ్చి అడగరన్న ఉద్దేశంతోనే తనపై మిగతా 7లో

## ఆదర్శప్రాయుడు

# మహాత్మజ్యోతిరావు పూలే

### కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన



నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు పాటుపడిన మహాత్మ జ్యోతిరావుపూలే అందరికీ ఆదర్శప్రాయుడు అని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావుపూలే 198వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నగరంలోని షరీన్‌నగర్‌లో ఉన్న జ్యోతిరావుపూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాలలేసి నివాళులర్పించారు. అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా ఒక చైతన్యవంతమైన జీవితం సాగించేందుకు చదువు చాలా అవసరమని ఆనాడే జ్యోతిరావుపూలే చెప్పారన్నారు. చెప్పడమే కాకుండా దానిని ఆచరించారన్నారు. కుల, లింగ, వివక్షతకు తావు లేకుండా విద్య, సమానత్వం మిగతా 2లో



ముస్లింలకు ఈద్ ముబారక్ చెబుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పి.జి.రాంపుల్లయ్యయాదవ్

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- ప్రార్థనల్లో పాల్గొన్న ప్రముఖులు

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:**
కర్నూలు నగరంలో గురువారం రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నగరంలోని ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు అల్లాహ్ సందేశాన్ని చదివి వినిపించారు. ఆనంద్ టాకీస్ సమీపంలోని ఈద్గా వద్ద ఉన్న రోడ్డుపై ముస్లింలు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కర్నూలు మిగతా 2లో

# ఘనంగా రంజాన్ వేడుకలు



అల్లా సందేశం వినిపిస్తున్న దృశ్యం



ప్రార్థనల్లో పాల్గొన్న కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్



ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి

## ఒకప్పటి కోవెలకుంట్ల

# నేటి బనగానపల్లె

- కాంగ్రెస్ కంచుకోటపై టిడిపి పాగా
- టిడిపిపై కాంగ్రెస్ పట్టు - ఆపై మిశ్రమ ఫలితాలు
- రెండుసార్లు ఏకగ్రీవం ఒక చారిత్రాత్మకం
- రెండు ఉప ఎన్నికలతో సహా 17 పర్యాయాలు ఎన్నికలు
- శాసనసభ స్పీకర్ - ఉప ముఖ్యమంత్రిని అందించిన నియోజకవర్గం
- ఒక్కరికే మంత్రి వర్గంలో అవకాశం
- మూడుసార్లు నియోజకవర్గ పునర్విభజన
- సోషలిస్టు-జనతా-స్వతంత్ర అభ్యర్థులను అందించిన కోవెలకుంట్ల
- మొదటి ఎమ్మెల్యే ముక్కమల్ల వెంకట సుబ్బారెడ్డి-ప్రస్తుతం కాటసాని రామిరెడ్డి
- అత్యధికం చల్లా - అత్యల్పం కర్రా




2లో

## కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలలో

# పటిష్ట ఏర్పాట్లు చేయండి



కౌంటింగ్ కేంద్రంలో అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూంల్లో భద్రపరిచేందుకు పక ద్భందీ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నంద్యాల శివారు ప్రాంతంలోని ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల, శాంతిరాం మెడికల్ కళాశాల, శాంతిరాం మిగతా 7లో




# పసుపుల ఎన్నికల వల

- పసుపుల గ్రామం నుండే ప్రధాన పార్టీ అభ్యర్థుల పోటీ
- వైసీపీ, టీడీపీ మధ్య పోటాపోటీగా సాగుతున్న ప్రచారం

**కోడుమూరు మేజర్‌న్యూస్ :**
కోడుమూరు నియోజకవర్గంలోని పసుపుల గ్రామం జరుగనున్న 2024 ఎన్నికల్లో కీలకంగా మారింది. నియోజక వర్గం మొత్తానికి పసుపులగ్రామం ఎన్నికలవల విసిరింది. ప్రధాన పార్టీలైన వైయస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల అభ్యర్థులు ఇరువురు పసుపుల గ్రామం నుండే ఎన్నికల రణక్షేత్రంలో ఢీ అంటే ఢీ అంటున్నారు. పసుపుల గ్రామం సర్పంచి బోగ్గుల శీలమ్మ కుమారుడైన బొగ్గుల దస్తగిరి తెలుగుదేశం పార్టి అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించగా, పసుపుల మిగతా 2లో

సూర్య

శుక్రవారం | 12 ఏప్రిల్ 2024

# పసుపుల ఎన్నికల వల





(మొదటిపేజీ తరువాయి)

గ్రామంలోనే ఓటుహక్కు కల్గివున్న ఆదిమూలపు సతీష్‌ను వైసిపి అధిష్టానం రంగంలోకి దింపడంతో ప్రధానపార్టీల అభ్యర్ధులు పసుపుల గ్రామంనుండే తలపడనున్నారు. ఇప్పటికే తెలుగుదేశం అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరి,వైసిపి అభ్యర్థిగా ఆదిమూలపు సతీష్‌లు పోటాపోటీగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించడంతో నియోజకవర్గంలో ఎండ వేడికంటే రాజకీయవేడే తీవ్రంగా పెరిగింది. వైసిపిలో కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అండదండలతో తమ అధినేత వైయస్ జగన్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్న ధీమాతో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ తనదైనశైలిలో ప్రచారంలో దూసుకెల్లుతున్నారు. కోట్ల హర్ష,ఆదిమూలపు సతీష్‌లు సంయుక్తంగా నియోజకవర్గంలోని గ్రామాలల్లో పర్యటించి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై ఎన్నికల్లో ఫ్యానుగుర్తుకు ఓట్లేసి గెలిపించాలని,సియంగా వైయస్ జగన్‌కు రెండోసారి అధికారం కట్టబెట్టాలని ఓటర్లను కోరుతున్నారు. మరోవైపు టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆశీస్సులతో ప్రచారం సాగిస్తున్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేస్తూ నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకొంటేనే మీ బిడ్డల భవిష్యత్తుకు పునాదులు పడతాయని ఓటర్లకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓట్లేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ఇదిలావుండగా వైసిపి,టిడిపి పార్టీలల్లో వలసలు భారీగా పెరిగాయి. ఎన్నికల్లో వలసపక్షుల వలసలు,పార్టీల గోడలు దూకే నాయకులతో కోట్ల హర్ష, ఎదురూరు విష్ణు గృహాలు నిత్యం తమ అభిమానుల,నేతల,కార్యకర్తలతో క్రిక్కిరిసిపోతున్నాయి. నామినేషన్‌ల అనంతరం ఈ ఎన్నికలవేడి ఇంకా ఎంత తీవ్రరూపం దాల్చనుందో..

# ఘనంగా రంజాన్ వేడుకలు



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పి.జి.రాంపుల్లయ్యయాదవ్

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎఎండి.ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కర్నూలు ఎంపీ అభ్యర్థి పిజి.రాంపుల్లయ్యయాదవ్, కర్నూలు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిరావుపూలే

(మొదటిపేజీ తరువాయి)

ద్వారానే సామాజిక, ఆర్థిక సమునునతికి బాటలు పడతాయనే జ్యోతిరావుపూలే ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలు చాలా గొప్పవన్నారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.

## ఒకప్పటి కోవెలకుంట్ల

# నేటి బనగానపల్లె

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఒకప్పటి కోవెలకుంట్ల నియోజకవర్గం నియోజకవర్గాల పునర్విభజనలో బనగానపల్లె నియోజకవర్గంగా మారింది. నంద్యాల పార్లమెంటు పరిధిలోని కోవెలకుంట్ల స్థానంలో బనగానపల్లె నియోజకవర్గం ఏర్పడింది. అప్పటి కోవెలకుంట్ల నియోజకవర్గం పరిధిలో కోవెలకుంట్ల, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాలు ఉండేవి. 2009 నియోజవర్గాల పునర్విభజనలో దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాలు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో చేరిపోగా, పాణ్యం నియోజకవర్గంలోని బనగానపల్లెతో పాటు కోవెలకుంట్ల, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల మండలాలతో కలిపి బనగానపల్లె కేంద్రంగా నియోజకవర్గం అవతరించింది. కోవెలకుంట్ల కాంగ్రెస్ కంచుకోటపై తెలుగుదేశం పాగా వేయగా ఆపై టిడిపిపై కాంగ్రెస్ పట్టుసాధించింది. ఆ తరువాత ఎన్నికల్లో నియోజకవర్గం మిశ్రమ ఫలితాలను అందిస్తుంది. ఒక సారి 2008 ఆవిర్భవించిన ప్రజారాజ్యానికి 2009 పట్టం కట్టగా, 2014లో టిడిపి ఖాతాలోకి వెళ్లింది. 2019 ఎన్నికల్లో మొదటిసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగిరింది. 1952వ సంవత్సరంలో మద్రాస్ రెసిడెన్సిలో కోవెలకుంట్ల అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో సోషలిస్టు పార్టీ అభ్యర్థి ముక్కమల్ల వెంకటసుబ్బారెడ్డి (గోమాగో) కాంగ్రెస్ అభ్యర్థి బొల్లవరం వెంకటసుబ్బారెడ్డిపై గెలుపొందారు. కోవెలకుంట్ల మొదటి ఎమ్మెల్యే ఎం.వెంకట సుబ్బారెడ్డి కాగా ప్రస్తుతం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కోవెలకుంట్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన బివి సుబ్బారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా అవకాశం లభించింది. అంతకు ముందు బివి సుబ్బారెడ్డి శాసనసభ స్పీకర్‌గా వ్యవహరించారు. కోవలకుంట్ల నియోజక వర్గంలో రెండుసార్లు ఎన్నికలు ఏకగ్రీవం కావడం చారిత్రాత్మకంగా చెబుతారు. మొత్తం రెండు ఉప ఎన్నికలతో కలిపి 17పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. 1953లో కోవెలకుంట్ల నియోజకవర్గంలో దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల, అవుకు, కొలిమిగుండ్ల, సంజామలు మండలాలు ఉండేవి. 1978లో కోవెలకుంట్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, అవుకు, కొలిమిగుండ్ల, సంజామలు మండలాలు నియోజకవర్గ పరిధిలోకి వచ్చాయి. 2009లో కోవెలకుంట్ల నియోజకవర్గం కోవెలకుంట్ల, బనగాన పల్లె, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల మండలాలతో బనగానపల్లె నియోజక వర్గంగా మార్పు చెందింది. కాంగ్రెస్ కంచుకోటైన కోవెలకుంట్లపై తెలుగుదేశం పార్టీ పాగా వేసింది. ఆ పై టిడిపి కోటని కాంగ్రెస్ తిరిగి చేజిక్కించు కుంది. 2009 లో బనగానపల్లె నియోజక వర్గంగా మార్పు చెందడంతో మిశ్రమ ఫలితాలను అందిస్తూ వస్తోంది. 2009 సాధారణ ఎన్నికలకు ముందు పురుడు పోసుకున్న ప్రజారాజ్యం పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నంద్యాల, బనగానపల్లెలో జెండా ఎగరేసింది. 1952లో సోషలిస్టు, 1955లో స్వతంత్ర, 1978లో జనతా పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. 1962 మరియు 1972లో జై ఆంధ్రా ఉద్యమ నాయకుడు, కాంగ్రెస్ అభ్యర్థి బి.వి. సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. 1962 నుంచి 1971వరకు మూడు పర్యాయాలు అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యత లు నిర్వహించారు. 1975 మరియు 1980లో రెండుసార్లు ఉప ఎన్నికలు జరిగాయి. 1972లో ఏకగ్రీవంగా గెలుపొందిన బివి సుబ్బారెడ్డి 1974లో ఉప ముఖ్యమంత్రి హోదాలో మృతి చెందారు. ఆయన మృతి చెందడంతో 1975 ఉప ఎన్నికల్లో ఎం.వి.సుబ్బారెడ్డి రెండవసారి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో దివంగత బివిసుబ్బారెడ్డి కుటుంబసభ్యులకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకుండా ఎం.వి.సుబ్బారెడ్డికి టిక్కెట్ ఇవ్వడంతో బివిసుబ్బారెడ్డి తనయుడు బి రామస్వామిరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 1978లో జనతాపార్టీ తరుపున పోటీ చేసిన కానాల అంకిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల వెంకటనాగిరెడ్డిపై గెలుపొందారు ఆయన రెండేళ్లకే మృతి చెందడంతో 1980 జనవరి 7న జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.కె.యు.రెడ్డి (మాయలూరి కొర్రపాటి వెంకట సుబ్బారెడ్డి) పోటీ చేయగా స్వతంత్ర అభ్యర్థి ఆది ఆంధ్ర చిన్న నారాయణ పై గెలుపొందారు. బి.వి.సుబ్బారెడ్డి రెండు సార్లు ఏకగ్రీవంతో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందగా, ఎం.వెంకటసుబ్బారెడ్డి ఒకసారి సోషలిస్టు పార్టీ తరుపున, రెండవసారి కాంగ్రెస్ పార్టీ తరుపున రెండుసార్లు ఎమ్మెల్యేగా గె లుపొందారు. కానాల అంకిరెడ్డి జనతపార్టీ తరుపున, బి.న రసింహారెడ్డి టిడిపి తరుపున ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కర్రా సుబ్బారెడ్డి వరుసగా మూడుసార్లు గెలుపొంది హ్యాటిక్ సాధించారు. చల్లా రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున రెండుసార్లు, కాటసాని రామిరెడ్డి ఒకసారి ప్రజారాజ్యం, మరోసారి వైఎస్సార్‌సీపీ తరుపున రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. బి.సి.జనార్ధన్‌రెడ్డి టిడిపి తరుపున 2014 ఎన్నికల్లో కాటసాని రామిరెడ్డిపై గెలుపొందారు. 1994 సాధారణ ఎన్నికల్లో టిడిపి తరుపున కర్రాసుబ్బారెడ్డి పోటీ చేయగా కాంగ్రెస్ తరుపున పోటీ చేసిన చల్లా రామకృష్ణారెడ్డిపై 1702 అత్యల్ప ఓట్లతో గెలుపొందారు. తిరిగి 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా రామకృష్ణారెడ్డి తెలుగుదేశం అభ్యర్థి కర్రా సుబ్బారెడ్డిపై 21,085 అత్యధిక ఓట్లతో గెలుపొందారు. 1978 త్రిముఖ పోటీలో సిపిఐ (ఎంఎల్) తరుపు జివి కొండారెడ్డి పోటీ చేసి ఓడిపో యారు. కోవెలకుంట్ల నియోజవర్గం బి.వి.సుబ్బారెడ్డి ఒక్కరికే మంత్రి వర్గంలో పని చేసే అవకాశం లభించింది. బివిసుబ్బారెడ్డి 1962-1971వరకు శాసనసభ స్పీకర్‌గా, 1972 నుంచి 1974వరకు ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. కోవెలకుంట్ల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన ఎం.వెంకటసుబ్బారెడ్డి (జపతా), పెండేకంటి వెంకటసుబ్బయ్య (కాంగ్రెస్), కానాల అంకిరెడ్డి (కాంగ్రెస్ ఎస్), చల్లా రామకృష్ణారెడ్డి (టిడిపి) తరుపున కాలక్రమేన నంద్యాల పార్లమెంటు సభ్యులుగా పోటీ చేశారు. పెండేకంటి వెంకటసుబ్బయ్య నంద్యాల నుంచి 8సార్లు ఎంపిగా పోటీ చేసి ఆరుసార్లు గెలుపొందారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ తరుపున నాల్గవసారి కాటసాని రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ తరుపున మూడవసారి బి.సి.జనార్ధన్‌రెడ్డి తలపడుతున్నారు.



మొదటి ఎమ్మెల్యే ముక్కమల్ల వెంకటసుబ్బారెడ్డి (గోమాగో)



ఉప ముఖ్యమంత్రి బి.వెంకటసుబ్బారెడ్డి



టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్‌రెడ్డి



కాటసాని రామిరెడ్డి



కమ్యూనిస్టు నేత జివి కొండారెడ్డి

**140-బనగానపల్లె నియోజకవర్గం**

| సం. | | అభ్యర్థి | పార్టీ | అభ్యర్థి | పార్టీ | మెజార్టీ |
|---|---|---|---|---|---|---|
| 1952 | | ఎం.వెంకటసుబ్బారెడ్డి | పోషలిస్ట్ | బి.వి. సుబ్బారెడ్డి | కాంగ్రెస్ | 4359 |
| 1955 | | బి.వి. సుబ్బారెడ్డి | ఇండిపి. | వెంకటసుబ్బయ్య | కాంగ్రెస్ | 4665 |
| 1962 | | బి.వి. సుబ్బారెడ్డి | కాంగ్రెస్ | ఏకగ్రీవం | | |
| 1967 | | బి.వి సుబ్బారెడ్డి | కాంగ్రెస్ | కొర్రెపాటి రామిరెడ్డి | ఇండి | 5275 |
| 1972 | | బి.వి సుబ్బారెడ్డి | కాంగ్రెస్ | ఏకగ్రీవం | | |
| 1975 | (ఉ.ఎ) | ఎం.వెంకటసుబ్బారెడ్డి | కాంగ్రెస్ | బి.రామస్వామిరెడ్డి | ఇండి | 7960 |
| 1978 | | కానాల అంకిరెడ్డి | జనతా | బత్తుల వెంకటనాగిరెడ్డి | కాంగ్రెస్ | 12668 |
| 1980 | (ఉ.ఎ) | ఎం.కె.వెంకటసుబ్బారెడ్డి | కాంగ్రెస్ | చిన్న నారాయణ | ఇండి | |
| 1983 | | బి. నరసింహారెడ్డి | టి.డి.పి | బత్తుల వెంకటనాగిరెడ్డి | కాంగ్రెస్ | 15797 |
| 1985 | | కర్రా సుబ్బారెడ్డి | టి.డి.పి | బి.రామస్వామి రెడ్డి | కాంగ్రెస్ | 11487 |
| 1989 | | కర్రా సుబ్బారెడ్డి | టి.డి.పి | ఎస్.వి సుబ్బారెడ్డి | కాంగ్రెస్ | 7191 |
| 1994 | | కర్రా సుబ్బారెడ్డి | టి.డి.పి | చల్లా రామకృష్ణారెడ్డి | కాంగ్రెస్ | 1702 |
| 1999 | | చల్లా రామకృష్ణారెడ్డి | కాంగ్రెస్ | కర్రా సుబ్బారెడ్డి | టి.టి.పి | 21085 |
| 2004 | | చల్లా రామకృష్ణారెడ్డి | కాంగ్రెస్ | యర్రబోతులవెంకటరెడ్డి | టి.టి.పి | 3103 |
| 2009 | | కాటసాని రామిరెడ్డి | ప్రజారాజ్యం | చల్లా రామకృష్ణారెడ్డి | కాంగ్రెస్ | 13686 |
| 2014 | | బి.సి జనార్ధన్‌రెడ్డి | టి.డి.పి | కాటసాని రామిరెడ్డి | వైసీపీ | 17341 |
| 2019 | | కాటసాని రామిరెడ్డి | వైసీపీ | బి.సి జనార్ధన్‌రెడ్డి | టి.డి.పి | 13547 |

# ఎస్వీ జగన్ సమక్షంలో సొంత గూటికి చేరుకున్న వైసీపీ కార్యకర్తలు


ఎస్వీజగన్ సమక్షంలో వైకాపాలోకి చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోతన స్వగృహంలో నంద్యాల విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో గురువారం పలువురు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం సాయంత్రం భూమా జగత్ విఖ్యాత సమక్షంలో టీడీపీ కండువాలు తమను మభ్యపెట్టి కండువాలు కప్పారని తాము ఎప్పటి కి వైసీపీ లోనే ఉంటామని వైసీపీ కార్యకర్తలు తెలిపారు. వారిని పార్టీ కండువా కప్పి వైసీపీలోకి జగన్మోహన్ రెడ్డి ఆహ్వానించారు.ఏవైనా సమస్యల ఉంటే తమ దృష్టికి తీసుకొనిరావాలని ఎస్వీ జగన్ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ప్రసాద్, ఏలియా, సుధాకర్ తదితరులు కౌన్సిలర్ చంటి ఆధ్వర్యంలో చేరారు.

# గవిగట్టు ఎన్నికల ప్రచారంలో వై. ప్రదీప్ రెడ్డి

**గవిగట్టులో ఎన్నికల ప్రచారానికి శ్రీ కారం చుట్టిన వై. ప్రదీప్‌రెడ్డి..**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై. ప్రదీప్ రెడ్డి. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి. ఆధ్వర్యంలో గురువారం మండలపరిధిలోని గవిగట్టు.పీకలబెట్టా.బాపులదొడ్డి గ్రామాలలోఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా గవిగట్టు గ్రామంలోని వెలసిన శ్రీశ్రీ బంగారమ్మవ్వ దేవాలయానికి వెళ్ళిశ్రీ బంగారమ్మవ్వ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మంత్రాలయ నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన వై.బాలనాగిరెడ్డి ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు వేసి గెలిపించాలని వారు ప్రతి ఇంటింటికీ వెళ్లి ఓటర్లును అభ్యర్థించారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఓటర్లుకు వివరిస్తూ వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా మీ గ్రామాలు అభివృద్ధి చెందలంటే రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి. మంత్రాలయం నియోజక వర్గం నుంచి వై. బాలనాగిరెడ్డి ని గెలిపిస్తే ఈ గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఓటర్లుకు వివరించారు. అలాగే వృద్ధులు. ఒంటరి మహిళల. వితంతువు. వికలాంగులకు పింఛన్లు కూడా రూ4వేలు వరకు పెంచుతూ పోతున్నారని పెట్టుబడి కింద రైతులకు మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.టీడీపీ నాయకులు కల్లిబొల్లి మాటలు నమ్మిఓటర్లు మోస పోవద్దని అందువల్ల మంత్రాలయం నియోజకవర్గం వైసిపి అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి ఫ్యాన్ గుర్తుకే మీఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారుఓటర్లును కోరారు. ఈ కార్య క్రమంలో మండల వైసిపి నాయకులు. చంద్రశేఖరరెడ్డి. రవిచంద్రారెడ్డి. సర్పంచ్ నాగరాజు. పీకలబెట్టా మూకిరెడ్డి. మూగలదొడ్డి అయ్యప్ప. మాజీ ఉపసర్పంచ్‌గాదెరెడ్డి.మునిస్వామి.బాపులదొడ్డి మహదేవ్. అయ్యప్ప. హులికన్వి సర్పంచ్ చిన్న మహదేవ్. గజేంద్రరెడ్డి సర్పంచ్ చంద్రశేఖర. హనుమాపురం ఈరన్న. వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జలకనూరు గ్రామంలో చెలరేగిన మంటలు

**– అదుపులోకి తెచ్చిన పోలీసులు**


పోలీస్ సిబ్బందితో కలిసి మంటలను ఆర్పుతున్న దృశ్యం

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని జలకనూరు గ్రామంలో చిన్నవాగు, కుందూనదిలో ఎవరో ఆకతాయిలు మంట పెట్టడంతో గ్రామంలోకి గ్రామ సమీపాన పెద్దగా మంటలు చెలరేగడంతో నంది కోట్కూరు రూరల్ సీఐ, మిడ్తూరు ఎస్ఐ జగన్‌మోహన్ గ్రామంలోకి వెళ్ళి గ్రామస్థులతో కలిసి మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. కానీ దట్టమైన కాలువల వెంట గడ్డి ఉండడంతో అతి పెద్దగా మంటలు చెలరేగాయి. దాదాపుగా మూడు ఫైరింజన్‌లతో ట్రాక్టర్లతో స్ప్రే చేయించి ఫైరింజన్లతో మంటలు ఆర్పడానికి పోలీసులు ఎంతో కృషి చేశారు. స్థానికంగా దట్టమైన పొగలు అలుముకోవడంతో గ్రామస్థులు భయాందోళనలకు గురయ్యారు. సమచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పూర్తిగా మంటలను అదుపు చేశారు. మంటలు అదుపులోకి రాకపోతే గ్రామమంతా దగ్ధం అయ్యేదని పోలీసుల సహాయంతో మంటలు ఆర్పడంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు. సమయానికి వచ్చిన పోలీసులకు, ఫైర్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**పాములపాడు, మేజర్ న్యూస్ :** భారతీయ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని పాములపాడులో గురువారం ఘనంగా నిర్వహించారు. బిసి, సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు గట్టు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కేజీ రోడ్డు పై ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాయలసీమ మహాసభ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నాగన్న, కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్,బీసీ జాతీయ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల సంజీవ రాయుడు, బిసి సంఘం నాయకులు ఆర్ఎస్ఆర్ గోపాల్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలోని అసమానతలను పోగొట్టడానికి ఎంతో కృషిచేశారని కొనియాడారు.వినోద్ కుమార్, గోపాల్, శ్రీనివాసులు, జాన్ బాబు, కొత్తపల్లి శంకర్ , నాగరాజు, రామకృష్ణుడు, శ్రీకాంత్ ,చాకలి శివుడు, సుధాకర్ ,షర్ఫుద్దీన్ అలీ పాల్గొన్నారు.

## సామాజిక మార్పుకోసం జీవితాన్నే త్యాగం చేసిన జ్యోతిరావు పూలే



**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** సామాజిక మార్పుకోసం జీవితాన్నే త్యాగం చేసిన ఘనత మహాత్మా జ్యోతిరావు పూలే దక్కిందని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నీలకంఠప్ప, ప్రధాన కార్యదర్శి ఎం.డి. బసవరాజు స్వామి, ఉపాధ్యక్షులు మల్లేశ్వరరావులు పేర్కొన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని వారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, భారతదేశ రాజ్యాంగం ఏర్పడినప్పటి నుండి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత పూలేకే దక్కిందని కొనియాడారు. కుల విపక్ష పేద ప్రజల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ పాఠశాలకు హాస్టళ్లను కూడ నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సాయినాథ్, రసాళే గోవిందరావు, రామన్న యాదవ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు

**– చంద్రబాబుపై మండిపడ్డ కర్నూలు ఎమ్మెల్యే**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాజధాని పేరుతో అమరావతిలో పేదల భూములను లాక్కొని చంద్రబాబునాయుడు అండ్ కో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేశారని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ విమర్శించారు. గురువారం కర్నూలు నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల సభలో చంద్రబాబు నాయుడు ముస్లిం సోదరులపై దేశద్రోహం కేసులు పెట్టించిన ఘటనలు ఇంకా కర్నూలు జిల్లా వాసులు మరచిపోలేదన్నారు. రంజాన్ తోఫా పేరుతో నాసిరకం వస్తువులను పేద ముస్లింలకు అందించిన పాపం ఆయనకే దక్కుతుందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముసిల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ సీట్లను ముస్లింలకు కేటాయించి తన చిత్తశుద్ధిని చూపారన్నారు. మైనార్టీలకు ఆనాడు వైఎస్సార్, నేడు జగన్‌మోహన్‌రెడ్డే అండగా నిలిచారన్నారు. చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌లు తమ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు ఏం చేశారో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. పేద, మైనార్టీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను కూడా జగన్‌మోహన్‌రెడ్డి తీసుకవచ్చారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాలలో పోలీసుల కవాతు



**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో పోలీసులు సెంట్రల్ యస్‌యస్‌బి దళాలతో ప్లాగ్‌మార్చ్‌ను నిర్వహించడం జరిగింది. సిఐ ప్రసాద్, యస్ఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం సమస్యాత్మక గ్రామాలైన ఆర్లబండ, కామన్‌దొడ్డి, దుద్ది గ్రామాలలో ప్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి నిఘా పెట్టడడం జరిగిందని సిఐ ప్రసాద్ అన్నారు. దానితోపాటు ఎలక్షన్‌లో భాగంగా సమస్యాత్మక గ్రామాల్లో ఈ ప్లాగ్‌మార్చ్‌ను నిర్వహించామన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వీఆర్వోకు తీవ్రగాయాలు


తీవ్రంగా గాయపడిన బాబు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని సంతోష్‌నగర్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వీఆర్వోకు తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. పంచలింగాల గ్రామానికి చెందిన బాబు కర్నూ లు మండలం రుద్రవరం గ్రామ వీఆర్వోగా విధు లు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని బైక్‌పై గ్రామానికి వెళ్తుండగా సంతోష్‌నగర్ వద్ద లారీ ఢీకొట్టింది. దీంతో స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్డీవో, తహసీల్దార్, తోటి వీఆర్వోలు ఆసుపత్రికి వచ్చి మెరుగైన వైద్యం అందించాలన్నారు. అయితే వీఆర్వో పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. బాబుకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. బాబు భార్య బోయ సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ సీఐ గౌతమి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మానవత్వానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచే పండుగ రంజాన్

**నందికోట్కురు, మేజర్‌న్యూస్ :** మానవత్వానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచే పమడుగ రంజాన్ అని ప్రముఖ వ్యాపారవేత్త రబ్బాని గ్రూప్ అధినేత, ముస్లీం మైనార్టీ సీనియర్ నేత అల్–హజ్–హాజీ మహబూబ్ సాహెబ్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మొల్ల రబ్బాని, జాకీర్‌హుస్సేన్‌లు అన్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా మసీదులళో ఉదయాన్నే ప్రార్ధనలు ఆచరించి 9 గంటలకు నందికోట్కూరు పట్టణం కర్నూల్ రోడ్డు మార్గంలో ఉన్న ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లీంల పరమ పవిత్రమైన రంజాన్ పర్వదినం నాడు ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సంతోషంగా జీవించాలని ప్రార్ధనలు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీంలు అశేషంగా పాల్గొన్నారు.

# రాముడు ధర్మ స్వరూపుడు


ప్రవచనాలు చేస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** ధర్మమంటే రాముడు, రాముడంటే ధర్మమని విశ్రాంత తెలుగు పండితులు గరుడాద్రి వనజకుమారి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని రాంబొట్ల దేవస్థానంలో ఏర్పాటు చేసిన శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహ కార్యక్రమంలో భాగంగా రెండవరోజు శ్రీరాముడు–ధర్మ స్వరూపుడు అనే అంశంపై ప్రవచించా రు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నగరూరి దీప్తి, కార్పొరేటర్ నగరూరి శ్రీనివాసులు, అర్చకులు గిరిష్‌శర్మ, మహాలక్ష్మి, కృష్ణకాంత్, ఆలయ సిబ్బంది పెద్ది శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మల్లేష్, రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :**బడుగు బలహీన ,అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే 198వ జయంతి వేడుకలను చాగలమర్రి పట్టణంలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలోగురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా చాగలమర్రి సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆ సంఘ జిల్లా నాయకులు సల్లా నాగరాజు ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్తగా అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిని కొనియాడారు. కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా (టైలర్ భాష), ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు కశినేని ఓబులేసు, సిమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బాల దస్తగిరి, సభ్యులు సుబ్బరాయుడు, శ్రీనివాసులు, సమ్మద్, సుధాకర్ రెడ్డి, మోహన్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## భూమా దంపతుల సమక్షంలో వైసీపీ సీనియర్ నాయకుడు టీడీపీలో చేరిక


భూమా దంపతుల సమక్షంలో తెదేపాలో చేరిన బండి లక్ష్మీ నరసయ్య కుటుంబం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** భూమా దంపతుల సమక్షంలో గురువారం వైసిపి సీనియర్ నాయకులు బండి లక్ష్మీ నరసయ్య టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ ,భర్త భార్గవ్ రామ్‌ల సమక్షంలో లక్ష్మీ నరసయ్య కుటుంబం తెలుగుదేశం పార్టీలోకి చేరింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధివిధానాలు మా నాయకత్వం నుంచి బండి లక్ష్మీ నరసయ్య కుటుంబం వైకాపాన్ని వేడి తెదేపాలు చేయడం జరిగిందన్నారు. లక్ష్మీ నరసయ్య కుటుంబాన్ని మనస్ఫూర్తిగా టీడీపీలోకి ఆహ్వానిస్తున్నామని వారికి అండగా ఉంటామని భూమా అఖిలప్రియ అన్నారు. తెదేపా నాయకులు బాలిశ్వర్ రెడ్డి, పడకండ్ల మాజీ కౌన్సిలర్ శూలం నరసింహులు ఆధ్వర్యంలో టీడీపీ లో చేరడం జరిగింది.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే


నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు అన్నారు. గురువారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే 197వ జయంతిని నిర్వహించారు. ముందుగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా చదువుకు ఎంతో కృషి మహానీయుడు జ్యోతిరావుపూలే అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పిజి.రాంపుల్లయ్యాదవ్, కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థ పరిగెల మురళీక్రిష్ణ, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, డీసీసీ గౌరవ అధ్యక్షుడు ఉండవల్లి వెంకటన్న, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు దామోదరం రాధాక్రిష్ణ, అనంతరత్నం, బతుకన్న, సత్యనారాయణగుప్తా, చంద్రశేఖర్, లాజరస్, ప్రమీల, వెంకటరాముడు, రవికుమార్,పీజీ నరసింహులుయాదవ్, పసుపుత ప్రతాప్‌రెడ్డి, వెంకటలక్ష్మి, హైమావతి, మద్దమ్మ పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన ముస్లీం కుటుంబాలు


కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**కొలిమిగుండ్ల,న్యూస్ః** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయునిపేటకు చెందిన బోడెమ్మగారి హాజి బాషా , ముక్యాబాయ్ బాష ఆధ్వర్యంలో ఆటో దస్తగిరి, మహబూబ్, దస్తగిరి, బాష, ఎర్రగుడి హుసేన్ వలి, నందిపాడు మహబూబ్ వలి, అంకిరెడ్డిపల్లె పెద్ద కొలాయ్, చిన్న కొలాయ్, నభీ రసూల్, కిశోర్, ఇస్మాయిల్ భాయ్, దూదేకుల బాల హుసేని, అమీర్ హుసేన్ తదితర ముస్లీం కుటుంబాలు వైకాపాను వీడి టీడీపీలో చేరాయి. వారికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిందని చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి నేడు చాలా మంది టీడీపీలోకి వస్తారని పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచితస్థానం లభిస్తుందని అందరూ కలిసి కష్టపడి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలిపారు.

## కర్నూలు ప్రజల నీటి కష్టాలు తీర్చాలని అల్లాను ప్రార్థించా


ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలు తీర్చాలని అల్లాను ప్రార్థించినట్లు కర్నూలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలని పాత ఈద్గాలో గురువారం ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ హిందూ, ముసిల, క్రిష్టియన్ అనే తేడా లేకుండా అన్ని పండుగలను కలిసి జరుపుకోవడం కర్నూలు ప్రజల గొప్పతనమన్నారు.

## ఎమ్మెల్యేకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు


ఎమ్మెల్యేలతో వైసిపి నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రంజాన్ పండుగ సందర్భంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి నివాసానికి వెళ్లి వైసీపీ కౌన్సిలర్లు, జామియా మసీద్ ప్రెసిడెంట్ ఖాసీంబేగ్, వహీద్, ఇషాక్, రియాజ్ అహ్మద్‌లతోపాటు తదితరులు ఎమ్మెల్యేకు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక నివాసానికి వెళ్లి నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు - ఈద్గా, మసీదుల్లో ప్రార్థనలు


ప్రసంగిస్తున్న ఇమామ్


ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు గురువారం ఎమ్మిగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఉదయం నుండే మసీదుల్లో, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లింలు ఒకరినొకరు అలింగనం చేసుకొని ముస్లింసోదరులురంజాన్‌శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కమిటీ రోడ్డులోని, పార్కు రోడ్డులోని ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేసి మత పెద్దలు ఖురాన్ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా మత పెద్దలు కర్నూలు పీఠాధిపతి మహమ్మద్ హుసేని, మీర్జా ఖైరుల్లా బేగ్, మౌలానా సిబగతుల్లా ఉమ్రిలు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఖురాన్ చదవాలని, ఐదు పూటల నమాజ్ చేసి అల్లా ఆశీస్సులు పొందాలన్నారు. ముస్లింలు ఉపవాస దీక్షలు చేసి ఎంతో పవిత్రంగా ఉన్నారు, అలాంటి సమయంలో ప్రతి ఒక్క ముస్లిం సమాజంలోని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1400 సంవత్సరాల క్రితమే మహమ్మద్ ప్రవక్త దేవుడి ఆదేశానుసారం ఫిత్రా, జకాత్ ను ప్రచురించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తోటి వారిని ప్రేమించి పేదలను ఆదుకొని అల్లా దీవెనలు పొందాలన్నారు. అల్లా ఎప్పుడు అందరికీ ఆశీస్సులు అందించి ప్రజలకు మేలు జరగాలని పవిత్ర రంజాన్ సందర్భంగా దేవుడు కరుణిస్తాడన్నారు. ప్రతి ముస్లిం తప్పనిసరిగా ఖురాన్ చదివి ఆశీస్సులు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ అల్లా చూపిన మార్గంలో నడవాలని తద్వారా ఆయన కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈద్గా మైదానాల్లో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనేందుకు వేలాదిక తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు డిఎస్పి సీతారామయ్య, సీఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన గంగుల



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రంజాన్ పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనురుల శాఖ రాష్ట్ర సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ ఉప సర్పంచ్ షేక్ మొహమ్మద్ సోహెల్ గురువారం పార్టీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ రాష్ట్ర సలహాదారుడు మాజీ శాసనమండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత నెల రోజులుగా ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో నెల రోజులుగా ఉపవాసం ఉండి భక్తిశ్రద్ధలతో తమ దీక్షలను రంజాన్ రోజు ప్రత్యేక ప్రార్థనలతో ఈ పర్వదినాన్ని జరుపుకోవడం పాటు ముస్లిం సోదరులకు ఈద్–ఉల్–ఫితర్ను ఆయన తెలియజేశారు. ప్రేమ మంచితనం దాన గుణాన్నికి ప్రతిక అని ప్రతిఒక్కరూ అల్లా అడుగుజాడల్లో నడుచుకోనీ సోదర భావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే గంగుల నాని తెలిపారు. అనంతరం గంగుల ప్రభాకర్ రెడ్డిని, ఎమ్మెల్యే గంగుల నాని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి మండల అధ్యక్షులు వీరభద్రుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు, గణేష్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ ఈసీమా బాబు, నాయబ్ రసూల్, మండల పార్టీ ప్రతినిధి మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం

**– విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి**



కార్యాలయాన్ని ప్రారంభించిన దృశ్యం

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. గురువారం నగరంలోని భారతమాత మందిరంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. మహాదాత కీ.శే.జి.పుల్లారెడ్డి కుమారుడుఏకాంబరరెడ్డి సౌజన్యంతో తన తల్లి కీ.శే.జి.నారాయణమ్మ పేరుతో ఈ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ హిందూ యువతీ, యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప్యూటర్ నేర్పడానికి శిక్షకురాలిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు, రాష్ట్ర సహ కార్యదర్శి ప్రాణేష్, రాష్ట్ర కోశాధికారి సందడి మహేష్, రాష్ట్ర సహా కోశాధికారి గూడా సుబ్రమణ్యం, రాష్ట్ర బజరంగళ్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర సహ సేవ ప్రముఖ్ గురుమూర్తి, రాష్ట్ర ధర్మ ప్రాచ ఎవి.ప్రసాద్, రాష్ట్ర కార్యాలయ ప్రముఖ్ భూపాలాచారి, విభాగ్ బజరంగ్‌దళ్ కన్వీనర్ నీలి నరసింహ, వీహెచ్‌పీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ, కార్యదర్శి భానుప్రకాష్, సహకార్యదర్శులు నాగరాజు, గిరిబాబు, గోవిందరాజులు, నగర అధ్యక్షుడు టీసీ మద్దిలేటి, వినాయక ప్రఖండ అధ్యక్షుడు చలపతి, భారత మాత ఆలయ ప్రధాన అర్చకులు భరద్వాజ శర్మ, ఆలయ కోశాధికారి విష్ణు సహస్రనామం పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలిపిస్తే నా గుండెల్లో పెట్టుకుంటా - డాక్టర్ దారా సుధీర్

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని చింతలపల్లి మరియు ఖాజీపేట గ్రామాలలో వైసీపీ నాయకులతో కలిసి గడపగడప కార్యక్రమంలో నందికోట్కూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యేగా గెలిపించండని మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని డాక్టర్ దారా సుధీర్ అన్నారు. రాష్ట్ర షాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గతంలో చేసిన అభివృద్ధి గ్రామాల్లో ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని, అంతేకాకుండా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఒక్క జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అని వచ్చే నెల 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల తర్వా టీడీపీ అడ్రెస్ గల్లంతు అవుతుందని మిడ్తూరు మండల జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మండల కన్వీనర్ లోకేశ్వరరెడ్డి అన్నారు. జగన్‌రెడ్డి మరోపక్క అన్ని వర్గాలకు నవరత్నాల పేరిట ఎన్నో పథకాలు అమలు చేశాడని ఇలాంటి ముఖ్యమంత్రి దొరకడం ఆంధ్ర ప్రజల అదృష్టం అని తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, దారా సుధీర్‌ను ఎమ్మెల్యేగా ఎన్నుకోవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు మల్లిఖార్జున రెడ్డి, బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, శేషిరెడ్డి, మాజీమార్కెట్ యార్డు ఛైర్మెన్ తువ్వా శివరామకృష్ణారడ్డి, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రవికుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆది జగదీశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి యాట ఓబులేసు, వైసీపీ సీనియర్ నాయకులు శివనాగిరెడ్డి, బన్నూరు నాగిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మౌలా, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ



రంజాన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా కఠోర నియమాలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలను చేసిన ముస్లీం సోదరులు రంజాన్ పండుగ రోజున బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లీం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో కఠోరమైన నియమాలను పాటించి రంజాన్ మాసాన్ని పూర్తి చేస్తారని వారితో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని బనగానపల్లె నియోజకవర్గ ముస్లీం సోదరులంద రికీ రంజాన్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్ , రాయలసీమ సలాం, అర్షద్ తదితర ముస్లీం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా చౌడేశ్వరీమాత రాయబార మహోత్సవం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని నందవరం శ్రీ చౌడేశ్వరీమాత దేవస్థానం నందు ఈ నెల 9వ తేదీ నుండి అమ్మవారి జ్యోతి మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారంనాడు అమ్మవారి రాయబార మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీ చౌడేశ్వరీమాతకు సహస్రనామార్చన , కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించారు. శ్రీ చౌడేశ్వరీమాత రాయబార మహోత్సవం సాయంకాలం ప్రారంభమైంది. అమ్మవారి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన బండి నందు చౌడేశ్వరీమాత ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాలతో తీసుకువచ్చి గ్రామ పొలాల్లో ఉన్న వేపచెట్టు వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ఆలయ అర్చకులు అమ్మవారికి మరియు చెన్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలను నిర్వహించి గ్రామానికి తీసుకొని రావడం జరుగుతుంది. ఈ రాయబారాది మహోత్సవంలో అత్యధిక మంది భక్తులు హాజరయ్యారు.



రాయబారాది మహోత్సవ దృశ్యం

# వైసీపీకి బిగ్ షాక్ – టీడీపీలో చేరిన 100 కుటుంబాలు



భూమా అఖిలప్రియ సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన 100 కుటుంబాలు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో వైసీపీ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. గురువారం గ్రామానికి చెందిన బొబ్బూరి వెంకటస్వామి, బొబ్బూరి శిరీష, లింగమ్మ, భానుప్రకాష్, కోనాటి శ్రీనివాసరావు, రామిరెడ్డి లక్ష్మిదేవి మరియు వీరి అనుచర వర్గం దాదాపు 100కుటుంబాలు ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో వైకాపాని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.వీరికి పార్టీ కండువాకప్పి భూమా అఖిలపియ ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి అఖిలప్రియ మాట్లాడుతూ మాపై నమ్మకంతో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితస్థానం కల్పిస్తామని రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు జరుగుతాయని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగిపోయి ఉన్నారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా తన విజయాన్ని ఆపలేరని ఆళ్లగడ్డలో టీడీపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా గ్రామాలలో తనపట్ల చూపిస్తున్న ప్రేమా అభిమానాలు మరువలేమని ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని రానున్న రోజుల్లో టీడీపీ కూటమికి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మండల టీడీపీ నాయకులు సిద్ధి సత్యనారాయణ, బొ బ్బూరి వెంకటస్వామి, శిరీష, లింగమ్మ, భానుప్రకాష్, శ్రీనివాసరావు, రామిరెడ్డి, లక్ష్మిదేవి, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆర్థిక అభివృద్ధే జగన్ ఎజెండా

**గడివేముల, మేజర్‌న్యూస్ :** పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి అజెండగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని వైసీపీ సీనియర్ యువ నాయకుడు కాటసాని శివ నారసింహారెడ్డి గురువారం నాడు పెసరవాయి గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. యువ నాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డికి గ్రామ వైసీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రాజారెడ్డలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. గొప్ప మనసున్న మహారాజు



ఇంటింటి ప్రచారం చేస్తున్న కాటసాని శివనరసింహారెడ్డి

జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రజలు, యువత ముందగు వేయాలన్నారు.ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శివానందరెడ్డి, పుల్లయ్య, అనిల్ కుమార్‌రెడ్డి, బండపల్లిరమేష్, మద్దిలేటిరెడ్డి, డాక్టర్ నిరంజన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, కుమార్ రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే



జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు అన్నారు. గురువారం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీటీనాయుడు మాట్లాడు తూ సమసమాజ నిర్మాణం కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన మహనీయుడు జ్యోతిరావుపూలే అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను పదవులకు దూరం చేశారన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల కోసం ప్రత్యేకంగా చట్టం చేయనున్నట్లు మేనిఫెస్టోలో తెలిపారన్నారు. టీడీపీ నాయ కులు వై.నాగేశ్వరరావుయాదవ్, రజక రాంబాబు, తిరుపాల్‌బాబు, సిపి.వెంకటేష్, సత్రం రామక్రిష్ణుడు, ఈశ్వరయ్య, కుంపటి క్రిష్ణ, గణేష్, గిత్తా క్రిష్ణ, బాలసంజన్న, హనుమంతరావుచౌదరి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** ముస్లీంల పవిత్ర మాసమైన రంజాన్ వేడుకలు ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం రంజాన్‌ను పురస్కరించుకొని ముస్లీంలు ఇమామ్ ఖాజా బందేనవాజ్ ఆధ్వర్యంలో పాత ఊర్లో ఉన్న జామీయా మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లీంలు పెద్ద ఎత్తున రాఘవేంద్ర సర్కిల్ నుంచి పురవీధుల గుండా ర్యాలీగా వెళ్ళి ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం సిఐ ఎరిషావలి ఆధ్వర్యంలో ఎస్ఐ గోపినాథ్ సిబ్బందితో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరికలు



తెదేపాలో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారని ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. సిరివెళ్ల మండలం గోవింద పల్లె గ్రామానికి చెందిన పలువురు తెదేపాలో చేరారు. గంగా దాసరి నాగిరెడ్డి, కొల్లి మునీశ్వర్ రెడ్డి, గంగ దాసరి వెంకటసుబ్బారెడ్డి, గొల్ల నరసింహుడు, తలపాటి శేఖర్, శ్రావణ కుమార్ రెడ్డి మరియు వారి అనుచర వర్గంతో పాటు 41 కుటుంబాలు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నుంచి అమరావతి వరకు ఏ జిల్లాలో చూసుకున్న రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

### విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాళిగి భాను ప్రకాష్

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మాజ్యోతిబా పూలే అని, ఆయన చేసిన పనులను మనం నిరంతరం ఆచరించాలని తద్వారా సామాజిక అసమానతలను తొలగించి సమసమాజ నిర్మాణం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు . అంతకు ముందు ఉదయం హరిశ్చంద్ర శరీన్ నగర్ లోని జ్యోతి బా పూలే విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు,బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బీద దళితులను ఇతర కులాలతో సామానంగా చూడాలన్న గొప్ప ఆశయాన్ని కలిగి ఆయన దాన్ని సాధించారని ఆయనను ఆదర్శంగా తీసుకుని కార్యకర్తలందరూ సమ భావన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా సహకార్యదర్శి గోవిందరాజులు,ఈ పూరి నాగరాజు,జిల్లా బజరంగ్ దళ్ సాప్తాహిక్ మిలన్ కన్వీనర్ సాయిరామ్, గుజరాతి సురేష్,వరసిద్ధి వినాయక ప్రఖంధ అధ్యక్షులు చలపతి ఉపాధ్యక్షులు బాబూరావు, వెంకటేశ్వర ప్రఖంధ కార్యకర్తలు రాజు తదితరులు పాల్గోన్నారు.



## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారనితెలిపారు.ఆఅల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## పెద్దకడుబూరులో ఘనంగా రంజాన్ వేడుకలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**రంజాన్ పర్వదినం సందర్భంగా పెద్దకడుబూరు మండల పరిధిలోనిచిన్నతుంభళం. కల్లుకుంట. మేకడోనా. నౌలకల్. బసలదొడ్డి. కంభళదహాల్. కంభళదిన్నే. జాలవాడీ. హెచ్. మురువణీ. పెద్దకడుబూరు. గంగులపాడు. తదితర గ్రామాలలో గురువారం ముస్లిం సోదరులు కలసి రంజాన్ వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా మండల కేంద్రమ్మైన పెద్దకడుబూరు గ్రామంలో ముస్లిం సోదరులు అందరు ఉదయాన్నే నూతనంగా వస్త్రాలను ధరించి గ్రామానికి సమీపంలో ఉన్న ఈద్గా దగ్గరకు వెళ్లి అక్కడ ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. అలాగే రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా రాష్ట్ర టిడిపి తెలుగు రైతు విభాగం అదికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులందరుకి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ముస్లిం సోదరులందరు ఒకరి నొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కల్లుకుంట గ్రామంలో కూడా ముస్లిం సోదరులు కూడా నూతన వస్త్రాలను ధరించి ఈద్గా దగ్గరకు వెళ్లి అత్యంత భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మత గురువులు మత పెద్దలతో పాటు ముస్లింలు సహోదరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# టిడిపి నుంచి వైసిపిలోకి చేరిక

**– 10కుటుంబాలు వైకాపా పార్టీ తీర్థం**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో టిడిపి పార్టీకి చెందిన 10కుటుంబాలు వైకాపా పార్టీలోకి గురువారం చేరారు. వారిని వైకాపా మండల ఇన్‌చార్జి మురళీరెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. కపటి భీమయ్య, అరికేరి తిక్కస్వామి, కొరివి సుంకయ్యతోపాటు మరో ఏడు కుటుంబాలు వైకాపా పార్టీలోకి చేరడం జరిగింది. ఎమ్మెల్యే బాలనాగరెడ్డి అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీ నుంచి వైకాపా పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు లవకుశీరన్న, బెట్టన్నగౌడు, మంగమ్మ, మాంతేష్‌స్వామి, బుల్లి నరసింహులు, జగదీష్‌స్వామి, కొరివి నాగరాజు, గానిగి వీరస్వామి, కాంట్రక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం | 12 ఏప్రిల్ 2024

## చికిత్స పొందుతున్న పిల్లల్ని పరామర్శించిన కాటసాని



**కల్లూరు మేజర్ న్యూస్:** కల్లూరు మండలం చిన్న టేకూరు గ్రామంలో ఉగాది వేడుకల్లో చిన్న అపశృతి చోటుచేసుకుని గ్రామంలోని చిన్న పిల్లలకు కరెంట్ షాక్ తగిలి కర్నూలు సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గురువారం కర్నూలు సర్వజన వైద్యశాలకు వెళ్లి ప్రమాదంలో గాయపడిన పిల్లలను పరామర్శించి హాస్పిటల్ సూపరెంటెండెంట్ మరియు వైద్య సిబ్బంది తో మాట్లాడి గాయపడిన పిల్లలకు మంచి వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కల్లూరు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ అవ్వ విగ్రహం ఊరేగింపు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో గురువారం పెద్దమ్మ అమ్మ విగ్రహాన్ని గ్రామస్తులు మేళతాళల మధ్య ఊరేగింపు నిర్వహించి పూజలు చేశారు. గ్రామంలో నూతనంగా పెద్దమ్మ అమ్మ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ట చేయనున్నారు. ఇప్పటికే గ్రామానికి బంధు, మిత్రులు రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను తనిఖీ చేసిన డీఎస్పీ

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** వచ్చే నెల13వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హొళగుంద మండల పరిధిలోని ఆంతర్ రాష్ట్ర సరిహద్దులో మార్లమడికి,హోన్నూర్ క్యాఫ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను గురవారం పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి వాహనాలను ఆపి తనిఖీ చేశారు.ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఇంత వరకు పట్టుకున్న మద్యంను గ్రామ చివరిలో ధ్వసం చేశారు. ఆయన వెంట ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ పెద్దయ్యనాయుడు,పోలీసులు పాల్గోన్నారు.

## వైసీపీ కార్యాలయంలో మహాత్మజ్యోతిరావుపూలే జయంతి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు వైసీపీ అసెంబ్లీ కార్యాలయంలో గురువారం మహాత్మజ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి.ఇంతియాజ్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి జాతీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావుపూలే అన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసిన మహనీయుడు అన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు పునాదులు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

## అండగా ఉంటాం: కోడుమూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి



నివాళులర్పిస్తున్న ఆదిమూలపు సతీష్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** వైసీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త ప్రతాప్ గురువారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆదిమూలపు సతీష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రతాప్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. సి.బెళగల్ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, ఆర్.కొంతలపాడు శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రామ్‌నాథ్‌రెడ్డి, రేమట సంపత్‌కుమార్, ఎదురూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఓర్వకల్లు మండలంలో గురువారం పవిత్ర రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్షలు ముగియడంతో ముస్లిం సోదరులు కొత్త వస్త్రాలు ధరించి ఉదయం ఈద్గాలు, మసీదులకు వెళ్లి ఈద్-ఉల్-ఫితర్ నవాజ్ చేశారు. మండల పరిధిలోని ఓర్వకల్లు, హుసేనాపురం, నన్నూరు, లొద్దిపల్ల, కాల్వ గ్రామాలతోపాటు అన్ని గ్రామాల్లోని మసీదు ప్రాంగాణాలు కళకళలాడాయి. మతపెద్దలు అల్లాహ్ బోధనలు వివరించారు. మసీదుల వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ రాజారెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు.



ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

## మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పండుగను పురస్కరించుకుని ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. పరస్పరం ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈద్గాల వద్ద మౌలానా ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఇరు పార్టీల అభ్యర్థులు
- నాయకులు, కార్యకర్తలో కిక్కిరిసిన పార్టీ కార్యాలయాలు



ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

**అత్మకూరు, మేజర్‌న్యూస్:** ముస్లీంలు అత్యంత పవిత్రంగా నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేసిన అనంతరం అత్యంత భక్తి శ్రద్దలతో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ నెలలో ఎంతో భక్తితో నిష్టగా ఉంటూ ప్రతి రోజు అల్లాను స్మరిస్తు ఐదు పూటలు నమాజ చేయడం రంజాన్ మాసం ప్రత్యేకత. గురువారం రంజాన్‌ను పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గాలలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఈద్గా ప్రాంతానికి చేరుకొని ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈద్గా ప్రాంతంలో ఆలింగనం చేసుకుంటూ ముస్లీం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా పార్టీ కార్యాలయాల్లో తమ అభిమాన అభ్యర్థులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపేందుకు ముస్లీం సోదరులు బారులు తీరడంతో ఆయా పార్టీ కార్యాలయాలు కిక్కిరిసిపోయాయి.



ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి

## మండల వ్యాప్తంగా ఈద్-ఉల్- ఫితర్ పండుగ వేడుకలు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా ముస్లీంల అతి పెద్ద పండుగ ఈద్-ఉల్-ఫితర్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే ఈద్గాల వద్ద ముస్లీంలు సామూహిక ప్రార్థనలు జరుపుకోవడంలో మునిగిపోయారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలు బుధవారం సాయంత్రం నెలవంక దర్శనంతో ముగిశాయి. ఈద్గాల వద్ద నమాజ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బండిఆత్మకూర, పార్నపల్లె, కడమలకాల్వ, లింగాపురం, ఈర్నపాడు, నారాయణాపురం తదితర గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఈద్గాల వద్ద ముస్లీంలు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు పున్యాసిస్తూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఉండడం ద్వారా పేదల ఆకలి ప్రతి ఒక్కరికి తెలుస్తుందని అన్నారు. మత సామరస్యానికి, భక్తి భావానికి ప్రతీకగా రంజాన్ ఉపవాస దీక్షలను చేపడుతారని, మానవుని పాపాలు ఉపవాసి ఆకలి దప్పికలలో పూర్తిగా సర్వ పాపాలు సమసిపోతాయని అన్నారు. ప్రతి ముస్లీం ఇస్లాం మత గ్రంథాన్ని పటించడంతో పాటు ఆకరి ప్రవక్త మహమ్మద్(-అ) చూపిన మార్గంలో జీవనం సాగించడం ద్వారా సార్ధకులవుతారన్నారు. అనంతరం ఈద్ నమాజ్ చదివి ఒకరికొకరు ఆత్మీ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖ తరపు నుండి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందితో ఎస్ఐ మల్లిఖార్జున చర్యలు తీసుకున్నారు.



లింగాపురం ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లీంలు

## పూలే ఆశయ సాధన కోసం కృషి చేస్తాం : నీలకంఠ



బిజెపి కార్యాలయంలో పూలేకు నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మలేకార్ శ్రీనివాసులు, ఆదోని అసెంబ్లీ కన్వీనర్ నాగరాజు గౌడ్‌లు పేర్కొన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని బిజెపి కార్యాలయంలో నగర అధ్యక్షుడు సాయి కుమార్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి చేసిన కృషి ఎనలేనివన్నారు. మహిళల విద్యాభ్యాసం కోసం పాఠశాలలను ప్రారంభించిన ఘనత పూలేకే దక్కిందన్నారు. ఆయన కలల సహాకారం కోసం భారతీయ జనతపార్టీ నిత్యం పని చేస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజి, కుమార్, ఉరుకుంద గౌడ్, కోసిగయ్య, లక్ష్మీకాంత్, రాహుల్ ఛాహన్, శ్రీకాంత్, వీరేష్‌లు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుల్లారెడ్డితోపాటు దాదాపు 80కుటుంబాలు గురువారం పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. అదే విధంగా ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మణిమోహన్‌రెడ్డితోపాటు 50కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. గౌరు దంపతులు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, టీడీపీ నాయకులు గోవిందరెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, నిరంజన్‌రెడ్డి, పెద్దగిడ్డయ్య పాల్గొన్నారు.



టీడీపీలో చేరుతున్న దృశ్యం

### తెలుగుదేశం పార్టీ కార్యకర్త అంజి కుటుంబానికి

## అండగా ఉంటాం : కోట్ల

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండలం బలపాలపల్లి గ్రామానికి చెందిన టిడిపి డోన్ నియోజకవర్గ ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు పిక్కిలి అంజి ఈ నెల10వ తేదీన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.విషయం తెలుసుకున్న డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డిలు గురువారం బలపాలపల్లి గ్రామానికి వెళ్లి పిక్కిలి అంజి ( ఆంజనేయులు) మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . కార్యకర్త అంజి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారితో పాటు బుగ్గన ప్రసన్నలక్ష్మి పోలూరు రాఘవ రెడ్డి,పోలూరు వెంకటేశ్వర రెడ్డి,ఉన్నాం చంద్రశేఖర్,తిరుమలేష చౌదరి, షెక్షవాలి చౌదరి,బుగ్గన ప్రభాకర్ రెడ్డి తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



# ఉగాది ఊరేగింపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

## చిన్నటేకూరులో 10 మంది పిల్లలకు 7 మంది పెద్దలకు విద్యుత్ షాక్

## గాయాలైన వారిని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**కల్లూరు మేజర్ న్యూస్ :** ఉగాది ఉత్సవాల్లో భాగంగా కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో ప్రజలు ప్రభోత్సవం గురువారం నిర్వహించారు. గ్రామంలో ఊరేగింపు జరుగుతుండగా వడ్డే మద్దిలేటి ఇంటి సమీపానికి ఉత్సవ ప్రభ రాగానే సమీపంలో ఉన్న విద్యుత్ తీగలు నుంచి షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఇందులో 10 మంది చిన్నారులు ఏడు మంది పెద్దలకు షాక్ తగిలింది పెద్దలు వెంటనే





తేరుకోగా చిన్నారులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి కుప్పకూలి అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీంతో బంధువుల రోధనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదం నెలకొంది. గాయాలపాలు అయిన చిన్నారులను వైద్య చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**పాణ్యం మేజర్ న్యూస్:** మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసమంత రోజాలు వుండి అనంతరం రంజాన్ పండుగను భక్తి,శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఫిత్ర, జకాత్ చెల్లిస్తారు. ప్రతి ముస్లిం తనకున్న దానిలో కొంత ఇతరులకు సహాయం చేస్తారు. ఈద్గాలో ఈద్-ఉల్-ఫితర్ నమాజు చేసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి విందులో పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### టిడిపి బెస్త సాధికార కమిటి జిల్లా అధ్యక్షులు పిజి. వెంకటేష్

**కల్లూరు మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని గురువారం కర్నూలు పట్టణంలోని లిబి క్యాంపు సమీపంలో లో గల పూలె భవన్ ఆవరణంలో మహాత్మ జ్యోతిరావు



పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిజి. వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు పూలే అని ఆయన తెలపారు. జ్యోతిరావు పూలేతో పాటు అయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, మహిళ అభ్యున్నతి కోసం పాటుబడిన మహోన్నత వ్యక్తులని ఆయన కొనియాడారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించడమే కాకుండా, భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన వ్యక్తిగా చరిత్రకెక్కాడని ఆయన అన్నారు. విద్య అందరికి సమానంగా అందాలని విద్య యొక్క విశ్వకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా అతనేనని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనకు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ కార్యదర్శి రాంబాబు,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మురళి మనోహర్ బిసి సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆర్థికమంత్రి సమక్షంలో

# ప్యాపిలి టిడిపి యువజన అధ్యక్షుడు వైసీపీలోకి చేరిక

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డి సమక్షంలో ప్యాపిలి తెలుగుదేశం పార్టీ పట్టణ టిడిపి యువజన అధ్యక్షులు , మండల బాలకృష్ణ ఫాన్స్ అధ్యక్షులు భూశెట్టి చిన్న సుంకయ్య ఆయన సోదరులు లక్ష్మణస్వామి, వెంకటేశ్వర్లు, పెద్ద సుంకయ్యలు టిడిపి పార్టీ నుంచి గురువారం వైసిపిలోకి చేరారు. ఆర్థిక మంత్రి బుగ్గన వైసీపీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్థిక మంత్రి బుగ్గన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమమే వైసీపీ ధ్యేయమని అన్నారు.రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపే ధ్యేయంగా పని చేయాలని మంత్రి బుగ్గన సూచించారు. కార్యక్రమంలో ప్యాపిలి జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బోరెడ్డి



పుల్లారెడ్డి, రాము , మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, రాజా మురళి, భువనేశ్వ ర్ రెడ్డి, చిన్న రామంజి, బోర్రా బ్రదర్స్, కొండయ్య, శివపాల్గొన్నారు.

# హిందూ,ముస్లింల కలయిక పవిత్ర రంజాన్

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసిపి ఇంఛార్జీ విరుపాక్షి



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న విరుపాక్షి..బుసినే చంద్రశేఖర్.

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** హిందూ, ముస్లింల పవిత్ర కలయికే రంజాన్ అని కుల,మతాలకు అతీతంగా నిర్వహించుకోవడం వల్ల ప్రజల్లో ప్రేమ,అనురాగం, ఆప్యాయతలు పెరుగుతాయని ఆలూరు వైసీపీ ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు.గురువారం ఆయా మసీదులల్లో వైసీపీ ఇంచార్జ్ విరుపాక్షి ఇఫ్తార్ విందులో పాల్గొని నమాజ్ లో పాల్గొన్నారు. హిందు, ముస్లింలు సోదర భావంతో ఒకరినొకరు ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు.శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత కానీ అల్లా సూచించిన ఖురాన్ కానీ ఏసు చెప్పిన బైబిల్ కానీ అన్ని సర్వ మతాలను ప్రేమించమని చెబుతుందని అన్నారు.అంతకుముందు చిప్పగిరిలో టీడీపీకి చెందిన కొండ పెద్దన్న,గురు బాల గోపాల్,రాముడు,రామాంజనేయులు వైసీపీలోకి చేరారు. వారికి విరుపాక్షి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఎల్లార్తి గ్రామంలో బుసినే చంద్రశేఖర్ దర్గాలో పూజలు నిర్వహించి రంజాన్ వేడుకలను ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు..

### సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లోకి తెలుగుదేశం

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** తెదేపా అధినేత చంద్రబాబు తోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అని బాబును సీఎంగా చేసుకునేవరకు టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు కృషి చేయాలని ఆలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభాద్రగౌడ్ అన్నారు.గురువారం హాలహర్వి మండలంలోని పచ్చారు పల్లె,బాపురం, జే.హెూసల్లి, సిద్ధాపురం తదితర గ్రామాలలో మిత్రపక్ష నాయకులు తెర్నెకల్ వెంకప్ప, చిదానంద, బసవరాజు, టీడీపీ సీనియర్ నాయకులు పాల్ రెడ్డిలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. అంతకుముందు బాపురం గ్రామ సర్పంచ్ నాగేంద్ర దంపతులు టీడీపీలోకి ఆహ్వానించారు. అలాగే బాపురం,జే.హెూసెల్లి గ్రామాలలో మహిళా కార్యకర్తలు టీడీపీలోకి చేరారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి కూటమి అభ్యర్థి అయిన వీరభద్రగౌడ్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో బాబు రాష్ట్ర ప్రజలకు



భవిష్యత్ కు గ్యారంటీ పథకాలను వివరిస్తున్న వీరభద్రగౌడ్

భవిష్యత్తు కు గ్యారంటీ పథాకలను అందించి వారి కళ్లలో ఆనందం చూస్తారని అన్నారు.అనంతరం గూళ్యం గాదిలింగేశ్వర స్వామి,టోపి మారెమ్మవ్వ దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు హరిరెడ్డి, మారుతి, శ్రీధర్, రాము యాదవ్, సర్పంచ్ మల్లికార్జున, అంజి, అంబన్న,జనసేన నాయకులు ఛత్రపతి, రాజశేఖర్ స్వామి,గుండయ్య స్వామి,మండల కన్వీనర్ సుధాకర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ జయంతి

# వాడవాడలా నిర్వహించాలి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ విగ్రహ దాత, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ లొడ్డ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మారెళ్ల గ్రామంలోని దళితవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ ప్రతి ఒక్కరూ ఆరాధించాలన్నారు. మారెళ్ళ గ్రామంలో ఈ నెల 14న భారీ ఎత్తున అంబేద్కర్‌జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలలో పటిష్ట ఏర్పాట్లు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఫార్మశీ కళాశాలల్లో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలను జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డితో కలిసి పరిశీలించి కట్టుదిట్టమైన ఏర్పాట్లపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డీఓ మల్లికార్జునరెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్‌లను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలలో విద్యుత్ సౌకర్యం, సీసీటీవీ కెమెరాలను అమర్చడంతో పాటు బారికేడింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూ బారీ కేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చి వెళ్లేందుకు ప్రత్యేక దారి తదితర ఏర్పాట్లను ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు ప్రణాళికా సిద్ధం



కౌంటింగ్ కేంద్రంలో కలెక్టర్‌కు వివరాలు తెలుపుతున్న అధికారులు

చేసుకోవాలన్నారు. అన్ని నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ కౌంటింగ్, స్ట్రాంగ్ రూంల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# అకారణంగా దాడి చేశారు

(మొదటిపేజీ తరువాయి)

దాడిచేసినట్లు భావిస్తున్నట్లు క్రిష్ణకాంత్ శర్మ చెప్పారు. తనకు ఎవ్వరితో విభేదాలు లేవని అయినప్పటికీ తనపై దాడి చేయడం ఎంతో బాదకలిగిస్తోందన్నారు. అనంతరం ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు వెంకట రామ రాజు మాట్లాడుతూ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రభుత్వంలో 200 మందికి పైగా బ్రాహ్మణులపై దాడులు జరిగాయన్నారు. దాడిచేసిన వారు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఏం చేయాలన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మారుతీ శర్మ మాట్లాడుతూ వైసీపీ నేతలు క్రిష్ణకాంత్ శర్మపై దాడులకు దిగడం దారుణమన్నారు. పురోహితులు, అర్చకులపై దాడులు పెరిగిపోయాయని తెలిపారు. ప్రతి ఒక్క బ్రాహ్మణుడు ఈ దాడిని ఖండించాలని ఆమె కోరారు. పార్టీలతో సంబంధం లేకుండా ఇలాంటి దాడులను తాము అడ్డుకునేందుకు ముందుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు బ్రాహ్మణ జేఏసీ కన్వీనర్ దేవిప్రసాద్, ఏ.పి.బి.ఎస్.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రావు, బ్రాహ్మణ సేవా సంక్షేమ మిత్రమండలి అధ్యక్షుడు చంద్రశేఖర్, ఏ.పి.బి.ఎం అధ్యక్షుడు సాయినాథ్ శర్మ, పరశురామ్ పరివార్ అధ్యక్షుడు ఆనంద్ రావ్, సుబ్రహ్మణ్య ప్రసాద్ పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం | 12 ఏప్రిల్ 2024

# ఎస్.ఆర్.బి.సీ ప్రధాన పంట కాల్వకు గండి

– అధికారుల నిర్లక్ష్య వైఖరి
– అధికారులు లేక వెలవెలబోతున్న కార్యాలయాలు

**అవుకుమేజర్,న్యూస్:** ఎస్.ఆర్.బి.సీకి చెందిన అవుకు రిజర్వాయర్ తిమ్మరాజు చెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే ప్రధాన కాల్వకు ఒకచోట భారీగా గండి పడిన విషయం విదితమే అలాగే మరో రెండు ప్రాంతాల్లో కూడా చిన్నగా నీరు లీకేజి జరుగుతోంది పంట కాల్వలను పరిరక్షించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరితోనే ఈ సంఘటన జరిగినట్లు రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట కాల్వలపై నిరంతరం పర్యవేక్షణ జరపాల్సిన అధికారులు కనీసం కార్యాలయాలకు వస్తున్న దాఖలాలు కూడా కనపడటం లేదని ప్రజలంటున్నారు. అధికారులు కర్నూలు తదితర ప్రాంతాల నుంచి వచ్చి వెలుతుండటంతో రిజర్వాయర్ పర్యవేక్షణ అయోమయంగా మారింది. పంట కాల్వలపైన విపరీతంగా ముళ్ల కంచెలు పెరిగినా కూడా పట్టించుకునే నాధుడు కరువయ్యారు. దీంతో పంట కాల్వల్లో ఒకచోట భారీగా గండి పడి నీళ్లు పంట పొలాలను ముంచెత్తాయి. పంట చేతికొస్తున్న దశలో ఈ ఘటన జరగడం పట్ల రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక మరో రెండు మూడు చోట్ల చిన్నగా కాల్వ నుంచి లీకేజి వస్తుండటంపట్ల కూడా వారు అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం గండిపడిన చోట చూడా కొంత కాలం నుంచి చిన్నగా నీరు లీకేజి వుతున్నా కూడా


ఎస్.ఆర్.బిసీ కాల్వలకు గండి పడిన దృశ్యం

పట్టించుకోకపోవడంత ఈ ఘటన జరిగినట్లు అంటున్నారు. ఎస్.ఆర్.బి.సీ ప్రధాన కార్యాలయంలో పూర్తిస్థాయిలో అధికారులు లేక కార్యాలయం వెలవెలబోతుందని ప్రజలు అంటున్నారు. దీనిని ఇకనైనా గుర్తించి పంట కాల్వల పరిరక్షణకై చర్యలు తీసుకోవాలని రైతాంగం విజ్ఞప్తి చేస్తోంది.

**ఈ.ఈ వివరణ :** ఈ సంఘటపై గురువారం ఈ.ఈ సురేష్ బాబును వివరణ కోరగా తాము పర్యవేక్షిస్తున్నామని గండిపడినచోట పూడ్చడానికి మరియు లీకేజి ఉన్న చోట మరమ్మత్తులు చేయడానికి యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నామని అన్నారు.

# ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిబాపూలే..

డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి




**డోన్,మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కొని యాడారు. గురువారం పూలే జయంతి సందర్భంగా పట్టణం లోని స్థానిక టిడిపి కార్యాలయ ంలో పూలే చిత్రపటానికి తెదేపా శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ పూలే ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని నడవాలని కోట్ల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికే ఫణి రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరి కిషన్, ఓబులాపురం శేషి రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీ ఈ కేశన్న గౌడ్ ,మండల టిడిపి అధ్యక్షుడు వెంకట నాయుని పల్లె శ్రీనివాసులు యాదవ్, చిన్న మల్కాపురం తిమ్మయ్య యాదవ్, భూమా నాగన్న, కిరణ్ యాదవ్, రంగస్వామి గౌడ్, బిజెపి నాయకులు వడ్డే మహారాజ్, కేసీ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు ఐదేళ్లలో తప్పకుండా అమలు చేస్తా: టీజీ భరత్


మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ .భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** తన ఆరు గ్యారంటీలను ఐదేళ్లలో అమలు చేసి కర్నూలు ప్రజల కష్టాలన్నింటిని తీరుస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరం లోని సీతారాంనగర్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు పారిశుధ్య పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. అర్హులకు పింఛ న్లు మంజూరు చేయలేదన్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించి నగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు 6గ్యారంటీల మేనిఫెస్టో రూపొందించినట్లు చెప్పారు. పదేళ్లపాటు అన్ని వార్డుల్లో తిరిగి సమస్యలు తెలు సుకొని ఈ మేనిఫెస్టోను తయారు చేశానన్నారు. కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాలకు మేలు జరిగేలా తాను కృషి చేస్తానన్నారు. ప్రజలు పొరపాటు చేయకుండా ఎంపీ, ఎమ్మెల్యేకి రెం డు ఓట్లు టీడీపీకి వేయాలని కోరారు.వార్డు ఇన్‌చార్జి హరిబాబు, మనోజ్, ప్రభాకర్, చంద్రశేఖర్, క్రిష్ణవేణి, లక్ష్మీజ్యోతి, సురేంద్రరెడ్డి, లోకేష్, యేసు, రాజశేఖర్‌రెడ్డి, ఈశ్వరయ్య, సురేష్, నరేష్, ఈరన్న, జనసేన నాయకులు పవన్, బూత్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో మౌలిక వసతుల కోసం రూ .200 కోట్లు ఖర్చు చేశాం

ప్రజలు మరోసారి అవకాశం కల్పిస్తే ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తా..ఎమ్మెల్యే గంగుల నాని


గంగుల నాని

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజక వర్గంలో రహదారుల నిర్మాణం కోసం పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖల ఆధ్వర్యంలో 200 కోట్లతో ఖర్చు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని శాస నసభ్యులు గంగుల నాని అన్నారు. ఆళ్ళగడ్డ పట్టణంలోని 10 సచివాలయాలకు ప్రతి సచివాలయానికి 50 లక్షల చొప్పున, మిగిలిన 81 సచివాలయాలకు రూ 16 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి మండలానికి 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 133 కెవి సబ్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి మంజూరు చేశారని నిర్మాణానికి దాని నిర్మాణానికి రూ. 140 కోట్లు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో 50 పడకల వైద్య శాల నిర్మాణం కోసం నాలుగు కోట్ల రూపాయలు, అదనపు వసతుల కోసం 8 కోట్ల రూపాయలు, అలాగే అర్బన్ హెల్త్ సెంటర్లు, నూతన సచివాలయ నిర్మాణాలు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇదంతా అభివృద్ధిలో భాగమేనన్నారు. 2019 ఎన్నికల హామీలలో భాగంగా రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చామని అందులో భాగంగా తెలుగు గంగ ప్రధాన కాలువను 25 కోట్లతో ఆధునికరించడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని అది పూర్తి చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఆళ్లగడ్డకు 50 పడకల వైద్యశాల తెస్తామని హామీ ఇచ్చామని హామీలో భాగంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల హామీలన్నీ నెరవేర్చడం జరిగిందన్నారు. సంక్షేమంలో భాగంగా కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించి నిధులు కోరి మంజూరు చేయించుకొని వాటిని పూర్తి చేయించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో తనకు మరొకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆళ్లగడ్డ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి, శాసనసభ్యులు గంగుల నాని స్పష్టం చేశారు.

# సెలవు దినాల్లో సైతం ప్రత్యేక కౌంటర్లు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును చెల్లించడానికి సెలవు దినాల్లో సైతం ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని నగర పాలక సంస్థ మేనేజర్ చిన్నరాముడు తెలిపారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూలు కౌంటర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నును ఏక మొత్తంలో చెల్లించిన వారికి ప్రభుత్వం 5శాతం రాయితీ కల్పిస్తుందన్నారు. అందులో భాగంగా సెలవు దినాల్లో కూడా ప్రత్యేకంగా పన్ను వసూలు కౌంటర్లు పనిచేస్తున్నాయని, పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.



# ఆధునిక హిందూ సమాజ నిర్మాణానికి జ్యోతిరావు పూలే కృషి

– జ్యోతిరావు పూలే జయంతి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే అంటరానితనాన్ని అసమానతలను దూరం చేసి ఆధునిక హిందూ సమాజ నిర్మాణానికి కృషి చేసి కార్యక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పలువురు కొనియాడారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకుని పట్టణంలోని పద్మావతినగర్ ఆర్చి వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పలు రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో :** పట్టణంలోని బీజేపీ నంద్యాల పార్లమెంట్ కో ఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ ఆదేశాల మేరకు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక హిందూ సమాజ నిర్మాణానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు.అసెంబ్లీ సమన్వయ కమిటీ నాయకులు కశెట్టి చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పట్టణ కార్యదర్శి లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల్‌కృష్ణారెడ్డి, ఏపీ సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతలమోహన్‌రావులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే దేశానికి చేసిన సమాజ సేవలను గుర్తు చేశారు. ఆధునిక భారత నిర్మాణ మహాత్మా పూలే మనదేశంలో సామాజిక విప్లవానికి పునాది వేసిన విప్లవకారుడు పూలే అన్నారు. అంటరానితనం, కులవివక్షతలపై అలుపెరుగని పోరాటం చేశారన్నారు. తన భార్యను సావిత్రిబాయి పూలే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా చేసిన ఘనత అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికారి ప్రతినిధి ఊకొట్టు వాసు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌ఖాన్, మైనారిటీ నాయకులు హుసేన్‌బాషా, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ ఆధ్వర్యంలో :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పద్మావతినగర్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సామాజిక సంఘ సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత సమాజంలోని సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా కృషి చేసిన మహనీయులు అన్నారు. ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు,అంగరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళల ఉద్ధరణకు కృషి చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లెల్ల శ్రీరాములు, కౌన్సిలర్ నాగార్జున, రాజేశ్వర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వేణు, సుధాకర్, పాల్గొన్నారు.

**ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో :** మాలమహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మేకల లింగస్వామి ఆధ్వర్యంలో మహాత్మా రావు జ్యోతిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఔన్నత్యానికి, దళిత జాతుల అంటరానితన నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. విద్యనే ఆయుధంగా అక్షరాన్నే ఆయుష్షుగా మలుచుకుని కుల విష సంస్కృతిని అణగదొక్కిన మహోన్నతుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఈకార్యక్రమంలో గుర్రం లక్ష్మీ, బాలయ్య, జిల్లెల్ల శ్రీరాములు, సునీల్, రాజశేఖర్, కొమ్ముపాలెం సునీల్, తదితరులు పాల్గొన్నారు.


పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


జ్యోతిరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గోకుల్‌కృష్ణారెడ్డి తదితరులు


జ్యోతిరావు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్